జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 4-6-2024 పేజీలు : 4



## ఈదురు గాలి బీభత్సం...

### నెలమట్టమైన రేకుల షెడ్

- వణికించిన ఉరుములు, మెరుపులు
- నేల కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు

2



# నిరీక్షణకు తెర

- నేడే పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు
- కౌంటింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు
- 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం

**కరీంనగర్ : పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం మంగళవారం తేలనున్నది. 21 రోజులుగా ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఫలితాలు వెల్లడికానున్నాయి. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థిగా బోయినపల్లి వినోద్‌కుమార్‌తోపాటు 25 మంది వివిధ పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్లు పోటీలో ఉన్నారు. ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య పోటీ జరిగింది. మూడు పార్టీల అభ్యర్థులు ఎవరికి వారు తామే గెలుస్తామని ధీమాను వ్యక్తం చేస్తున్నారు.**

కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాలు అంతర్భాగంగా ఉన్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 17,97,150 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 8,77,483 మంది పురుషులు, 9,19,565 మంది మహిళలు, 102 థర్డ్‌జెండర్లు ఉన్నారు. మే 13న జరిగిన పోలింగ్‌లో ఈనెల నియోజకవర్గంలో 72.54 శాతం ఓట్లు పోలయ్యాయి. 6,34,663 మంది పురుషులు, 6,68,982 మంది మహిళలు, 45 మంది థర్డ్‌జెండర్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1,625 మంది వయో వృద్ధులు, దివ్యాంగులు ఉండగా హెూం ఓటింగ్ ద్వారా 1,560 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 10,200 మంది పోలింగ్ సిబ్బందికిగాను 8,811, 1,018 మంది సర్వీసు ఓటర్లకుగాను 476 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 13,03,690 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని పోటీచేసిన అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. ఆ ఫలితాలు వెల్లడించడానికి ఎన్నికల కమిషన్ జూన్ 4న ముహూర్తం ఖరారు చేసింది. పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ కళాశాలలో సీసీ కెమెరాలు, పకడ్బందీ ఏర్పాట్ల మధ్య పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్లను లెక్కించనున్నారు. మంగళవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో కౌటింగ్ ప్రక్రియ ప్రారంభం కానున్నది. కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఓట్లను లెక్కిస్తారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 395 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 18 టేబుళ్లు 22 రౌండ్లలో ఓట్లను లెక్కిస్తారు. చొప్పదండి నియోజకవర్గంలోని 327 పోలింగ్ కేంద్రాల ఓట్లను 24 రౌండ్లలో 14 టేబుళ్లపై లెక్కిస్తారు. వేములవాడలోని 260 పోలింగ్ స్టేషన్ల ఓట్లను 14 టేబుళ్లపై 19 రౌండ్లలో లెక్కిస్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 287 పోలింగ్ కేంద్రాల ఓట్లను 14 టేబుళ్ల 21 రౌండ్లలో, హుజూరాబాద్‌లో 305 పోలింగ్ కేంద్రాల ఓట్లు 14 టేబుళ్లు, 22 రౌండ్లలో లెక్కిస్తారు. మానకొండూర్‌నియోజకవర్గంలో 316 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లను 14 టేబుళ్లు, 23 రౌండ్లలో, హుస్నాబాద్ నియోజకవర్గంలో 304 పోలింగ్ కేంద్రాల ఓట్లను 14 టేబుళ్లు, 22 రౌండ్లలో ఓట్లను లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ప్రత్యేకంగా లెక్కించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆయా పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లకు ప్రత్యేక సీటింగ్ అరేంజ్‌మెంట్ చేశారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మంచినీటి వసతి, ఫ్యాన్లు, కూలర్లతోపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం 124 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 124 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 124 మందిని మైక్రో అబ్జర్వర్లుగా నియమించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించేందుకు 21 మంది కౌంటింగ్ సూపర్లవైజర్లను, 35 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను, 14 మంది మైక్రో అబ్జర్వర్లు నియమించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. 8.30 గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభిస్తారు.

## కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి

2



## ప్రమాదవశాత్తు ఎస్ఆర్‌కే డైరీలో పడి కార్మికుడి మృతి



**జమ్మికుంట జూన్ 3(ప్రజా జ్యోతి):** జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో గల ఎస్ ఆర్ కె డైరీలో కార్మికుడిగా పనిచేస్తున్న షేఖ్ ముజీబ్ (44) అనే కార్మికుడు ప్రమాదవశాత్తు ఈటీపీ ట్యాంకులో పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నందిగామ గ్రామం, కృష్ణ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడని గత 4 నెలలుగా వెంకటేశ్వర్లపల్లిలోని ఎస్ ఆర్ కె పాలడైరీలో టెక్నికల్ ఆఫీసర్‌గా పనిచేయు చున్నాడని సోమవారం విధులలో భాగంగా ఈటీపీ ట్యాంక్ ను చెక్ చేసే సమ యంలో ప్రమాదవశాత్తు కాలు జారి ట్యాంక్ లో పడి పోగా గమనించిన తోటి కార్మికులు, సిబ్బంది జనరల్ మేనేజర్ మెచినేని మధు వెంటనే అతని బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా డాక్టర్ పరీక్షించి మృతి చెంది నట్లు నిర్ధారించినట్లు తెలిపారు. మృతుని భార్య షేఖ్ కరీమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మి కుంట సీఐ వరుగంటి రవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఈదురు గాలి బీభత్సం... నెలమట్టమైన రేకుల షెడ్

- వణికించిన ఉరుములు, మెరుపుల- నేల కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు

- పూర్తి గా కూలిన రేకుల షెడ్ - దిక్కుతోచని స్థితిలో రైతు





**జమ్మికుంట, జూన్3(ప్రజా జ్యోతి):** గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగి ఉక్కిరి బిక్కిరవుతున్న ప్రజలపై ఆదివారం ఒక్కసారిగా ఈదురు గాలి విరుచుకుపడింది... వాతావరణం చల్లబడిందని ఊపిరి పీల్చుకునేలోగానే బీభత్సం సృష్టించింది. ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన రేనుకుంట్ల కుమార్ కి చెందిన పాడి పరిశ్రమ గేదెల కోసం వేసుకున్న రేకుల షెడ్డు ఆదివారం వీచినా భారీ గాలి బీభత్సవానికి పూర్తిగా నేలమట్టం అయింది.. రైతు రేనుకుంట్ల కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గత బిఆర్ఎస్ ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టు దళిత బంధు పథకం ద్వారా తనకు గేదెల పెంపకానికి వచ్చిన డబ్బు నుండి సుమారు 3లక్షల 50వేల తో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకొని గేదెలను పెంచుతూ వాటి పాల ద్వారా వచ్చే డబ్బుతో జీవనం కొనసాగిస్తున్న క్రమంలో ప్రకృతి కన్నీరు చేసి తన జీవనాధారమైన గేదెల రేకుల షెడ్డు ఒక్కసారిగా కుప్పకూలడంతో రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశాడు.. ఆదివారం వీచిన గాలికి రేకుల పైకప్పు పూర్తిగా సుమారు 200 మీటర్ల వరకు రేకులు గాలిలో కొట్టుకుపోయి పడ్డాయని అన్నారు... రేకుల షెడ్డు కోసం ఏర్పాటు చేసిన గోడలు పూర్తిగా కూలి నేలమట్టమయ్యాయని రేకులు కూడా మళ్లీ ఉపయోగపడకుండా వంగిపోయాయని కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు.. ప్రకృతి విపత్తు వల్ల ఏర్పడిన నష్టాన్ని ఎలాగైనా ప్రభుత్వమే తనను ఆదుకోవాలని అధికారులను వేడుకున్నారు..

# అనారోగ్యంతో బాధపడుతున్న దంపతులకు అండగా కాంగ్రెస్ నాయకుడు


**యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జద్**





**జమ్మికుంట,జూన్3 (ప్రజా జ్యోతి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు కొత్తపల్లి లో నివసిస్తున్న రమేష్ దంపతులు గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు..రమేష్ భార్యకు థైరాయిడ్ ఇబ్బమెడిపడుతుండగా భర్త పచ్చకామెర్ల తో బాధపడుతుంటే చుట్టుపక్కల ఉన్న కుటుంబాలు చేరదీసి కొంతమేర సహకరించినప్పటికీ ఆరోగ్య సమస్య పరిష్కార కాకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జద్ సోమవారం వారి ఇంటికి వచ్చి 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భార్యాభర్తలకి మెరుగైన చికిత్సను అందించాలని డాక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు... వీరికి ఇద్దరు కూతుర్లు,ఒక కుమారుడు ఉన్నారు..వీరు రోజు వారి కూలీ తో వచ్చిన డబ్బుల తో జీవనం కొనసాగిస్తుండగా గత నెల రోజుల నుండి రోజు వారీ జీవనం కూడా ఇబ్బంది గా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఎవరన్నా దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న రమేష్ కుటుంబాన్ని హాస్పిటల్లో చేర్పించిన సజ్జద్ ను 19వ వార్డు ప్రజలు అభినందించారు.

# యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట,జూన్3 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించబడిన మొహమ్మద్ సజ్జు ని ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడయాత్ర నుండి మొదలై రేవంత్ రెడ్డి పాదయాత్ర భట్టి పాదయాత్ర లో అహర్నిశలు కష్టపడి సామాన్యులకు అండగా నిలబడి దేనికి బెదరకుండా పార్టీ ముందుకు సాగే విధంగా కష్టపడ్డా సజ్జు కి ముందు ముందు చాలా గొప్ప పదవులు రావాలని మండల కాంగ్రెస్ పార్టీ తరపున కోరుకుంటూ దీనికి సహకరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి , దుద్దుల శ్రీధర్ బాబు కి, ఎం ఎల్ సి బల్మూర్ వెంకట్ కి, హుజురాబాద్ నియోజకవర్గం వొడితల ప్రణవ్ కి ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో %ంఎ% ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాసపల్లి రమేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు వాసాల సుధీర్ ,వేణు , సురేష్, సల్లు బాబా, శివ ,హర్షర్ ,శశి, తదితరులు పాల్గొన్నారు..

# కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

**పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి**



**జమ్మికుంట, జూన్ 3 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో లోకసభ ఎన్నికల లెక్కింపు మంగళవారం జూన్4న జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికల లెక్కింపు ప్రక్రియకు విఘాతం కలగకుండా, సజావుగా సాగేలా తీసుకునేటువంటి ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ ఆఫ్ సి.ఆర్.పి.సి. అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వుల జూన్4 మంగళవారం ఉదయం 6 గంటల నుండి జూన్5 బుధవారం ఉదయం 06గంటల వరకు, ఒకవేళ రీ-కౌంటిగ్ జరిగితే అవికూడా ముగిసేవరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఐదుగురికి మించి గుమికూడరాదని తెలిపారు. ఏదైనా చట్టపరిధిలోని కారణం చేత సమావేశ పడవలసిన అవసరం ఏర్పడితే సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ప్రజా జ్యోతి పెద్దపల్లి ప్రతినిధి జూన్ 03**

ఎన్నికల పరిశీలకులతో కలిసి కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావిష్ గుప్తా, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ఆన్ లైన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ రామగిరి లోని మంథని జేఎన్టీయూ కళాశాలలో జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, 4 అసెంబ్లీ సెగ్మెంట్ ల ఈవిఎం ఓట్ల లెక్కింపు కోసం ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ సెగ్మెంట్ ల వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 81 మంది సిబ్బందిని బృందాల వారీగా ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, డి.టి. ప్రవీణ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.